# అటవీశాఖ కార్యాలయం ఎదుట
# ఆందోళన




**ఉట్నూర్, -నవభూమి:** తమ భూముల్లో మొక్కలు నాటొద్దని పేర్కొంటూ బుధవారం ఉట్నూర్ ఫారెస్ట్ కార్యాలయం ఎదుట గంగాపూర్, దంతన్‌పల్లి, బీర్సాయిపేట్‌కు చెందిన రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా జాడి లింగన్న, దుర్గం మల్లయ్య, గంగన్న, నర్సయ్య, లక్ష్మీ, విజయలు మాట్లాడుతూ.. గంగాపూర్ గ్రామానికి చెందిన 200 మంది రైతులు 550 ఎకరాలలో తాతల కాలం నుంచి వ్యవసాయం చేసుకుంటున్నామన్నారు. తమతోపాటు గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలిచ్చారని పేర్కొన్నారు. నాన్ ట్రైబల్ అయిన తమకు పట్టాలివ్వక పోగా భూములు లాక్కునే ప్రయత్నాలు సాగుతున్నాయని ఆందోళన చెందారు. తాజాగా ఫారెస్ట్ అధికారులు తమ భూములలో మొక్కలు నాటే కార్యక్రమానికి పూనుకునేందుకు చూస్తున్నారన్నారు. తమకు ఇవే భూములు ఆధారమని ఆవేదన వ్యక్తం చేశారు. 2012 సంవత్సరం వరకు తమకు అప్పటి ప్రభుత్వాలు పహానీలు ఇవ్వడంతో బ్యాంక్‌లో రుణాలు కూడా తీసుకున్నామన్నారు. ఏజెన్సీలోని నాన్ ట్రైబల్స్‌కు రైతులకు కనీసం రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు ఇవ్వకపోగా.. ఉన్న భూములే లాక్కునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన చేశారు. తమ భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎఫ్‌డీవో రేవంత్ చంద్రను వివరణ అడుగగా తాము ఎవరి భూములు లాక్కోవడం లేదని 2011 సంవత్సరంలో ఫారెస్ట్ ఉన్న భూములను చెట్లు నరికి వ్యవసాయం చేస్తున్న వ్యక్తుల భూములలో మళ్లీ మొక్కలు నాటే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అవి ఫారెస్ట్ భూములను వాటిలో అడవిని పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు.

## అవగాహన సాగుతో
# అధిక దిగుబడులు



2




నవభూమి

ఆదిలాబాద్

అనుబంధం

10 మే,2025 శనివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# హ్యాట్సాఫ్ సిందూర్..
## త్రివిధ దళాలకు అభినందనల వెల్లువ



**భీంపూర్, -నవభూమి:** త్రివిధ దళాలకు అభినందనలు..సిందూర్ ఆపరేషన్‌లో పాల్గొన్న భారత త్రివిధ దళాల సైన్యానికి మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు అభినందనలు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడారు గత నెలలో జమ్మూ-కశ్మీర్‌లోని పహల్గాంలో 26 మంది అమాయకులను పాకిస్థాన్ ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారన్నారు. అభం-శుభం తెలియని అమాయక ప్రజలను చంపడంపై భారత సైన్యం సిందూరం పేరిట ఆపరేషన్ నిర్వహించి ప్రతీకారం తీర్చుకుందని తెలిపారు. ఈ చర్యను యావత్తు భారతదేశంతోపాటు ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో సంఘీభావం తెలుపుతున్నాయని పేరొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్‌రావు, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, గాదె సత్యం, తోట తిరుపతి, పడాల రవీందర్ పాల్గొన్నారు.సైనికులు విజయం సాధించాలని పూజలు భారతదేశ సైనికులకు మద్దతుగా వారు విజయం సాధించాలని గురువారం నిర్మల్ పట్టణంలోని నాయుడివాడ హనుమాన్ ఆలయంలో కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. అలాగే నిర్మల్ పట్టణంలోని శాస్త్రినగర్ కాలనీలో మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయంపై మోదీ చిత్రపటానికి వీర తిలకం దిద్దారు. ఈ కార్యక్రమంలో మహిళా బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భైంసా పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ప్రధాని మోదీ చిత్రపటానికి ఎమ్మెల్యే రామరావు పటేల్ పాలాభిషేకం చేశారు.కరంజీ గ్రామస్తుల జేజేలు ఆపరేషన్ సిందూర్‌పై ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని కరంజి(టి) గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం యువకులు, రైతులు, అన్ని పార్టీల నాయకులు డప్పువాయిద్యాలతో గ్రామమంతా ర్యాలీగా వెళ్తూ జయజయ నాదాలు చేశారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. ఉగ్రవాదుల అంతానికి భారత్ చర్యలను స్వాగతించారు.

## నల్ల బ్యాడ్జీలతో
# జర్నలిస్టుల నిరసన




2

# కోడపల్లి మండలంలో వడదెబ్బతో ఇద్దరు మృతి



**కోటపల్లి-నవభూమి:** మహబూబ్‌నగర్ జిల్లా కోటపల్లి మండలంలో వడదెబ్బతో ఇద్దరు మృతి చెందారు. మండలకేంద్రానికి చెందిన కర్ణాటకం లక్ష్మి(50) బంధువు ఇటీవల మరణించగా ఆమె అంత్యక్రియలకు వెళ్లి ఇంటికి వచ్చి అస్వస్థతకు గురి అయింది. వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించింది.మండలంలోని సూపాక గ్రామానికి చెందిన నల్లగుంట మల్లయ్య(60) రేషన్ కార్డ్‌లో తన పేరు లేకపోవడంతో దరఖాస్తు చేసుకోవడానికి కోటపల్లి ఎంపీడీవో కార్యాలయం రాగ కూర్చున్న వద్దనే కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో వృద్ధులు , చిన్నారులు ముందు జాగ్రతలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# తరుగు పేరిట దోపిడీ



**ఖానాపూర్, -నవభూమి:** కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంతో ఇప్పటికే గోస పడుతున్న రైతులకు కొనుగోలు కేంద్రాల్లో సెంటర్ నిర్వాహకులు, రైస్ మిల్లర్ల తీరుతో ఇబ్బందులకు గురవుతున్నారు. ధాన్యం తూకంలో అడ్డగోలు కోతలు పెడుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. తేమ, తాలు, తప్ప పేరిట 40 కిలోల బస్తాకు 3 కిలోల చొప్పున కోత పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వాస్తవానికి ఒక బస్తాకు 40 కిలోలు తూకం వేయాల్సి ఉండగా ఖానాపూర్ పీఏసీఎస్ నిర్వాహకులు, మిల్లర్లతో కుమ్మక్కై ఒక్కో బస్తాకు 43 కిలోల తూకం వేస్తున్నారని రైతులు చెబుతున్నారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో తరుగు పేరిట నిలువు దోపిడీ చేస్తున్నారని గురువారం రైతులు వాపోయారు.

# ప్రధాన కార్యదర్శిని కలిసిన రామన్న

**ఎదులాపురం,-నవభూమి:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రామకృష్ణారావును మాజీ మంత్రి జోగు రామన్న గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆయనను శాలువాతో సన్మానించారు.అనంతరం ఆదిలాబాద్ ని యోజకవర్గ అభివృద్ధికి సం బంధించిన అంశాలు, ఇతరత్రా విషయాలపై చర్చించారు. మాజీ మంత్రి వెంట నాయకుడు అష్రాఫ్ ఉన్నారు.



# నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

**జన్నారం -నవభూమి:** ఎలాంటి నోటీసు లేకుండా విజయవాడలోని సాక్షి ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి నివాసానికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేసిన ఏపీ పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరు నరసయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళుతున్న కారణంగా జర్నలిస్టులను భయపెట్టి అదుపులో పెట్టుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ఏపీ పోలీసులు కార్డన్ సెర్చ్ భాగంగా బలవంతంగా ఇంట్లో చొరబడి తనిఖీలు చేశారనీ పేర్కొన్నారు. ఆ తనిఖీల్లో ఏమీ లభించలేకపోయినా.. కేవలం రాజకీయ కక్షపూరిత కుట్రలో భాగంగానే సాక్షి ఎడిటర్ ను ఇబ్బంది పెట్టాలన్న వ్యూహంలో భాగంగానే తనిఖీలు చేశారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని జర్నలిస్టులను, ఎడిటర్లను నియంత్రించుకోవాలనుకోవటం మతిలేని చర్యగా భావిస్తున్నామనీ అన్నారు. తనిఖీలుగా పేరు చెప్పినా అది దాడిగానే భావిస్తున్నామనీ, ఏపీ పోలీసుల తీరుపై అన్ని యూనియన్లు ఖండించాయని అన్నారు. ఏపీలో జర్నలిస్టులపై మొదలైన పోలీస్ వేధింపులను తక్షణమే ఆపకపోతే జాతీయ స్థాయిలో నిరసన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. నిరసనలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లింగన్నగౌడ్, కోశాధికారి చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శి జాడి వెంకటయ్య సభ్యులు వేణుగోపాల్, రమేష్, ప్రశాంత్ సత్యం,మహేష్, శివరామకృష్ణ పవన్, శంకర్,



# రైతులకు అందుబాటులో గన్నీ సంచులు

**దస్తురాబాద్,-నవభూమి:** రైతులకు గన్నీ సంచులను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ ఆదేశించారు. గురువారం నమస్తే తెలంగాణ దినపత్రికలో 'గన్నీ సంచుల కొరత..ఎగబడ్డ రైతులు' అనే కథనం ప్రచురితం అయింది. కథనానికి జిల్లా అధికారులు వేగంగా స్పందించారు. గురువారం మండలంలోని రేవోజిపేట గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కొనుగోల కేంద్రంలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. తేమ శాతం వచ్చిన గన్నీ సంచులు ఇవ్వడం లేదని రైతులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకపోవడంతో అధికారులు, నిర్వాహకుల పైన ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.తేమ శాతం వచ్చిన రైతులకు గన్నీ సంచులను అందించాలని ఆదేశించారు. తేమ శాతం వచ్చిన రైతుల పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. లారీల కొరత,గన్నీ సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. రెండు లారీలలో ధన్యాం బస్తాలను లోడ్ చేసి తక్షణమే రైసు మిల్లుకు పంపించాలన్నారు.అలాగే గన్నీ సంచులు సైతం గోదాం నుండి తెప్పించాలని అధికారులకు సూచించారు. ధాన్యం పంపిన రిపోర్టులను, గన్నీ సంచుల రిపోర్టును అందించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.



కాగా పీఏసీఎస్ సీఈవోకు నోటిసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. డీసీవో కల్లె పాపయ్య, డీఎం సుధాకర్,డిప్యూటీ తహసీల్దార్ యాదవ రావు, సీనియర్ అసిస్టెంట్ సంతోశ్, రైతులు,తదితరులు ఉన్నారు. కాగా, నమస్తే తెలంగాణలో వచ్చిన కథనానికి జిల్లా అధికారులు వేగంగా స్పందించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# అవగాహన సాగుతో అధిక దిగుబడులు

**ముధోల్-నవభూమి:** వ్యవసాయంపై అవగాహనతో పంటల సాగులో నాణ్యమైన ఉత్పత్తులను,అధిక దిగుబడులు సాధించవచ్చని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలం లోని వెంకటా పూర్ గ్రామంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు తప్పనిసరిగా మట్టి నమూనా పరీక్ష లు చేయించుకోవాలని సూచించారు సేంద్రియ ఎరువులతోని అధిక దిగులు సాధించవచ్చని పేర్కొన్నారు అధిక యూరియా వాడుతున్నారని దీంతో భూమి సారం కోల్పోతుందని అన్నారు. కెపాసిటీ మించి రసాయన ఎరువులు వాడకూడదని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన సలహా సూచనలు పాటిస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాదించాలని అన్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వలన భూసారం పెరగడంతో పాటు రైతుకు ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తాయని పేర్కొంన్నారు. అలాగే ఏరువాక ,వ్యవసాయ పరిశోధనా స్థానం ముధోల్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నర్సయ్య మాట్లాడుతూ రైతులు భూమిని కాపాడాలని పేర్కొన్నారు. ఎక్కువ రసాయన ఎరువులతో పాటు యూరియా వలన భూమిలోని సారమంత కోల్పోయి నిర్జీవంగా మారుతుందని దీంతో దిగుబడులు తగ్గుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరు తాము సూచించిన సలహా సూచన లు పాటిస్తూ అధిక దిగుబడును పొందాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం భృహత్తర కార్యక్రమం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలన్నే కార్యక్రమం శ్రీకారం చుట్టిందని అన్నారు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, డిఎఓ అంజిప్రసాద్,ఆర్టికల్చర్ జిల్లా అధికారి రమణ,ఎడిఎ వినయ్ బాబు,శాస్త్రవేత్తలు డా.విజయ్ కుమార్,డా.కార్తీక్,జావిద్ బాషా, నాయకులు నర్సగౌడ్, కోరి పోతన్న,టి రమేష్,దేవోజి భూమేష్,సురేందర్ రెడ్డి,సాయినాథ్,రామ్ నాథ్, రైతులు తదితరులు, పాల్గొన్నారు.



# అందుబాటులో గన్నీ సంచులు



**దస్తురాబాద్,-నవభూమి:**రైతులకు గన్నీ సంచులను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను రెవెన్యూ అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ ఆదేశించారు. గురువారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'గన్నీ సంచుల కొరత.. ఎగబడ్డ రైతులు' అనే కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. గురువారం మండలంలోని రేవోజిపేట గ్రామంలో గల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. తేమ శాతం వచ్చిన గన్నీ సంచులు ఇవ్వడం లేదని రైతులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడంతో అధికారులు, నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమ శాతం వచ్చిన రైతులకు గన్నీ సంచులను అందించాలని ఆదేశించారు. తేమ శాతం వచ్చిన రైతుల పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.లారీల కొరత, గన్నీ సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రెండు లారీలలో ధాన్యం బస్తాలను లోడ్ చేసి తక్షణమే రైసు మిల్లుకు పంపించాలన్నారు. అలాగే గన్నీ సంచులు గోదాం నుంచి తెప్పించాలని అధికారులకు సూచించారు. ధాన్యం పంపిన రిపోర్టులు, గన్నీ సంచుల రిపోర్టును అందించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. పీఏసీఎస్ సీఈవోకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కాగా.. అధికారులు రెండు లారీలలో 1800 బస్తాల ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించారు. 2500 గన్నీ సంచులను గోదాం నుంచి తెప్పించి రైతులకు అందజేశారు. 2వేల ధాన్యం బస్తాలను హమాలీలు తూకం వేస్తున్నారు. ఆయన వెంట డీసీవో కల్లె పాపయ్య, డీఎం సుధాకర్, డిప్యూటీ తహసీల్దార్ యాదవరావు, సీనియర్ అసిస్టెంట్ సంతోష్ ఉన్నారు.

# హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**భైంసా,-నవభూమి:** హైదరాబాద్‌లోని తన నివాసంలో మాజీ మంత్రి హరీశ్‌రావును ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, లోలం శ్యాంసుందర్ మర్యాద పూర్వకంగా కలిశారు.ముథోల్ నియోజకవర్గ సమస్యలపై అడిగినట్లు వారు తెలిపారు. వీరి వెంట మాజీ మంత్రి జోగు రామన్న ఉన్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ వివాహ వేడుకలు

**తొగుట-నవభూమి:** తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాగాల కొండల్ రెడ్డి శోభ స్వగృహంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తొగుట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాగాల కొండల్ రెడ్డి శోభ గార్ల 29వ వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ మాజీ ఎంపీపీ గందారి లతనరేందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయి, నాయకులు సిద్ది శ్రీనకార్ రెడ్డి, బుసా నిరంజన్ రెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి, లింగలా కృష్ణ, చిక్కుడు ఉప్పలయ్య, సింహారెడ్డి, మధు, బాల్ రాజ్, భరత్, మల్లేశం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# షట్టర్ల వేలానికి స్పందన కరువు




**దుబ్బాక -నవభూమి:** మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చే కమర్షియల్ షట్టర్ల వేలానికి వ్యాపారస్తుల నుంచి స్పందన కరువైంది. స్పెషల్ ఆఫీసర్,అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశాల మేరకు గురువారం దుబ్బాకలోని మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 11 కమర్షియల్ షట్టర్ల కు వేలం ప్రక్రియ నిర్వహించారు. పోచమ్మ గుడి వద్ద గల 2 షట్టర్లకు గాను షాప్ నెంబర్ 4 ను మాత్రమే వేలం పాట ద్వారా డీ.కృష్ణవేణి దక్కించుకున్నారు. లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద నున్న మున్సిపల్ కాంప్లెక్స్ ఫస్ట్ ఫ్లోర్ లోని 6 షట్టర్లు, 2 బీహెచ్ కే సముదాయం వద్దనున్న నాలుగు షట్టర్లకు ఎలాంటి దరఖాస్తులు రాకపోవడం గమనార్హం. ఈ వేలం ప్రక్రియలో ఏఈ శ్రీకాంత్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, జ్యోతి పలువురు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలకు భవనాల పరిశీలన



**బెజ్జంకి-నవభూమి:** హుస్నాబాద్‌లో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలను తిరిగి మండలానికి మార్చడానికి గురుకుల ఎస్సీ సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ,వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి,ఉపాధ్యాయురాలు స్వప్న గురువారం పర్యటించి మండల కేంద్రంలోని బాలికల, బాలుర ప్రభుత్వోన్నత పాఠశాల భవనాలను పరిశీలించినట్టు మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చోరవచూపి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలను తిరిగి మండలానికి మార్చడానికి కృషి చేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ వెల్లడించారు.ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, ఆలయ చైర్మన్ జెల్లా ప్రభాకర్,డైరెక్టర్లు మల్లేశం,పులి సంతోష్,గ్రామ శాఖాధ్యక్షుడు బండిపల్లి రాజు, ఐలయ్య,రవి,రొడ్డ మల్లేశం,రావుల నర్సయ్య,రమేశ్ పాల్గొన్నారు.

# సిఈఐఆర్ ద్వారా సెల్ ఫోన్ల రికవరీ

**కంఠేశ్వర్-నవభూమి:** నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 12 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధిత యజమానులకు అందజేసినట్లు నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయి రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎస్సై సాయి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెలలో ట్రైన్ లలో సెల్ ఫోన్స్ పోగొట్టుకున్న వారి ఫోన్స్ లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా 12 ఫోనులను ట్రేస్ చేసి మొబైల్ యజమానులను పిలిపించి వారి ఫోన్స్ అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఇక ముందు కూడా ఎవరైనా ట్రైన్ లో టికెట్ ఉండి ఫోన్స్ పొగిట్టుకుంటే జి ఆర్ పి రైల్వే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు.



# బైక్ దొంగ అరెస్టు



**మోపాల్ -నవభూమి:** నిజామాబాద్ నాలుగో టౌన్ పరిధిలోని రోటరీ నగర్ నుండి రాత్రి సమయంలో నవీన్ అనే వ్యక్తి బైక్ దొంగిలించాడు. అదే రోజు రాత్రి మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామ శివారులోని ఒక గుడిలో, ముదక్పల్లి గ్రామంలో గల ఒక గుడిలో హుండీ నీ దొంగలించాడు. మళ్ళీ అదే గ్రామంలో గుడి పక్కన గల ఇంటి ఆవరణలో మరో బైక్ ని అపహరించాడు. నేరస్థుడు నవీన్(27) గతంలోనూ దొంగతనాలు చేసి పట్టుబడి, మూడేండ్ల జైలు జీవితం కూడా గడిపాడని తెలిసింది. విడుదలయ్యాక విలాసం కోసం మళ్లీ దొంగతనాలను చేస్తున్నట్లు ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకున్న ఎస్సై యాదగిరి గౌడ్, ఎస్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ సామ్యూల్, నిజామాబాద్ ఉన్నత అధికారులు, సిఐ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# నగరంలోని రద్దీ ప్రదేశాల్లో డాగ్స్ స్క్వాడ్



**కంఠేశ్వర్ -నవభూమి:** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంతాలలో డాగ్స్ స్క్వాడ్ తనిఖీలు గురువారం రాత్రి నిర్వహించడం జరిగిందని ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రఘుపతి శుక్రవారం తెలిపారు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో అనుమానాస్పదంగా తిరుగుతున్నటువంటి వ్యక్తుల బ్యాగులను చెక్ చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు నగరంలో చోటు చేసుకోకూడని తనిఖీలు చేపట్టినట్లు తెలిసింది. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అత్యవసర పరిస్థితులలో డయల్ 100ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**జక్రాన్ పల్లి-నవభూమి:** రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎంపికయ్యే విధంగా సమ్మర్ కోచింగ్ క్యాంప్ ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ముత్తెన్న అన్నారు. జక్రాన్పల్లి మండలంలోని కలిగోట్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ముత్తెన్న శుక్రవారం సందర్శించారు. జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో కలిగోట్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వాలీబాల్ కోచింగ్ క్యాంపులో భాగంగా నేడు యువజన క్రీడ అధికారి ముత్తెన్న ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు వాలీబాల్, వాలీబాల్ నెట్టు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ్మర్ వాలీబాల్ కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకొని రాబోయే రోజుల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎంపికయ్యె విధంగా మెలుకువలు నేర్చుకోవాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమాచారి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణ, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయుడు

